## జిల్లా ఓటరు జాబితాను విడుదల చేసిన కలెక్టర్ నిఖిల

**వికారాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:** ఓటరు తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ నిఖిల గురువారం సాయంత్రం విడుదల చేశారు. ఓటరు జాబితాలో కొత్త ఓటర్ల నమోదు, సవరణలు వంటి ప్రక్రియను ఈ మధ్య కాలంలోనే ఎన్నికల అధికారులు చేపట్టడం జరిగింది. దీంతో ఓటరు తుది జాబితాను ఫైనల్ చేస్తూ జిల్లా కలెక్టర్ నిఖిల అధికారికంగా పత్రిక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలో మొత్తం ఓటర్లు 8,81,028 మంది ఉండగా, వికారాబాద్ నియోజకవర్గంలో 2,14,523 మంది ఓటర్లు, పరిగి నియోజకవర్గంలో 2,34,652 మంది, తాండూరు నియోజకవర్గంలో 2,15,897 మంది, కొడంగల్ నియోజకవర్గంలో 2,15,956 మంది ఓటర్లు ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో సాధారణ ఓటర్లు 8,80,466 మంది ఉండగా, వారిలో పురుషులు 4,41,688, మహిళా ఓటర్లు 4,38,752, ఇతరులు 26 మంది ఓటర్లు ఉన్నట్లు జాబితాలో పేర్కొన్నారు. ఎన్ఆర్ఐ ఓటర్లు 21 మంది ఉండగా, వారిలో పురుషులు 20 మంది, మహిళా ఓటర్లు 1 ఉన్నారు. సర్వీస్ ఓటర్లు 541 మంది ఉండగా, వారిలో పురుషులు 536 మంది, మహిళా ఓటర్లు 5 మంది ఉన్నట్లు జిల్లా ఎన్నికల అధికారి ప్రకటనలో తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## 160రోజులుగా భూనిర్వాసితుల ఆందోళన

**షాబాద్, జనవరి 6, ప్రభాతవార్త :** భూపరిహారం కోసం చందన్‌వెల్లి భూనిర్వాసితులు చేపడుతున్న ఆందోళన శుక్రవారానికి 160 రోజులు పూర్తి చేసుకుంది. ఇప్పటికైన అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అర్హులైన రైతులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతామన్నారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితుల సంఘం అధ్యక్షుడు నీరటి ఆంజనేయులు, రైతులు అనంతం, శోభ, దయాకర్, నర్సింలు, మల్లేష్, చార్లీ, బాలమణి, భాగమ్మ, పెంటమ్మ తదితరులు ఉన్నారు.



హైతాబాద్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న చందన్‌వెల్లి భూనిర్వాసితులు





శిథిలావస్తుకు చేరుకున్న బస్టాండ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం

- శిథిలావస్తలో పాఠశాల భవనం
- పెచ్చులు రాలుతున్న గదుల పైకప్ప
- ఉపాధ్యాయులు, దాతల సహాయంతో తాత్కాలిక గదుల నిర్మాణం
- మెరుగైన ఫలితాలు సాధిస్తున్నా సౌకర్యాలు మాత్రం కరువు
- టాయిలెట్స్ లేక కనీస అవసరాలకు విద్యార్థి, విద్యార్థినులు అవస్థలు
- మూడేళ్ళుగా సోషల్ సబ్జెక్టుకు లేని టీచర్
- విద్యార్థులే అటెండర్ విధులు, స్వీపర్ లేక అపరిశుభ్రంగా ఆవరణ
- టీచర్ లేక ఏడాదిగా ఆర్ట్ అండ్ క్రాఫ్టుకు విద్యార్థులు దూరం

# భయం గుప్పిట్లో...పేదల చదవులు

**ఆమనగల్లు, జనవరి05, ప్రభాతవార్త:**
ప్రైవేటుకు ధీటుగా ఫలితాలు సాధిస్తున్నా సౌకర్యాల లేమి మాత్రం విద్యార్థుల పాలిట శాపంగా మారింది. కనీస అవసరాలు తీర్చుకోవడానికి కూడ సౌకర్యాలు లేక భావి భారత పౌరులు నానా అవస్థలు పడుతున్నారు. ఆర్థిక భారంతో ప్రైవేటు పాఠశాలలకు వెళ్ళలేక ప్రభుత్వ పాఠశాలలకు వస్తుంటే సమస్యలతో సాహసం చేయవలసి వస్తున్నది. అడుగడుగున ఎదురౌతున్న సమస్యలు పేద విద్యార్థుల భవిష్యత్తును వెక్కిరిస్తుంది. అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని అనే సామెతను తలపిస్తుంది ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ మండల పరిషత్ ఉన్నత పాఠశాల స్థితి. ప్రభుత్వం వేల కోట్లు విద్యాభివృద్ధికి వ్యయం చేస్తున్న పేద విద్యార్థుల అవసరాలు తీరడం లేదు. వివరాలలోకి వెళితే... ఆమనగల్లు పట్టణంలోని బస్టాండ్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల నేడు అధ్వాన్నంగా తయారైంది. పాఠశాల విద్యార్థులు సమస్యల సుడిగుండంలో ఇరుక్కుని కాలం వెళ్ళదీస్తున్నారు. 1961లో శంఖుస్థాపన చేసి నిర్మించిన భవనం 1963లో ప్రారంభించారు. అనంతరం ఈభవనంలో ప్రభుత్వ ఆసుపత్రి నిర్వహించగా, కాలక్రమేణా ఆసుపత్రి పట్టణ శివారులో సొంత భవనంలోకి వెళ్ళింది. దాని తరువాత ఈభవనంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కొనసాగించి ఎంతోమందికి విద్యాబుద్దులు నేర్పింది. అనంతరం తరగతుల అప్‌గ్రేడుతో ఉన్నత పాఠశాలకు ప్రమోషన్ రాగా ప్రస్తుతం 6నుండి 10వ తరగతి వరకు తరగతులు నిర్వర్తిస్తున్నారు. భవనం నిర్మించి దాదాపు 6 దశాబ్దాలు దాటడంతో బిల్డింగ్ పూర్తిగా మన్నిక తగ్గి నేడు శిథిలావస్తుకు చేరుకుంది. నాడు ఎంతో మందిని ఉన్నతంగా తీర్చిదిద్దన పాఠశాల నేడు పాలకులు, అధికారుల పట్టింపులేని ధోరణితో భవనం పూర్తిగా దెబ్బతిన్నది. క్షణ క్షణం...భయం భయంగా విద్యార్థులు, సిబ్బంది బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతూ రోజులు ముగిస్తున్నారు. పాఠశాల భవనంపై అభద్రతాభావం రేకెత్తడంతో ఉపాధ్యాయులు, దాతల సహకారంతో పాఠశాల ఆవరణలో రేకులతో 6గదులను నిర్మించి పాఠశాలను ముందుకు తీసుకుపోతున్నారు. ప్రస్తుతం 6నుండి 10వ తరగతి వరకు తరగతులు నడుస్తున్నాయి. దాదాపు 93 మంది బాలికలు, బాలుర విద్యార్థులు చదువుకుంటున్నారు. 47మంది బాలికలు, 46మంది బాలురు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. వీరికి కనీస అవసరాలు తీర్చుకోవడానికి మూత్రశాలలు, మరుగుదొడ్లు అందుబాటులో లేవు. దీంతో బాలికలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల సిబ్బంది తాత్కాలికంగా ఓ టాయిలెట్ను ఏర్పాటు చేసుకుని కాలం వెళ్ళదీస్తున్నారు. వీటి నిర్వహణకు స్కావెంజర్( మరుగుదొడ్ల నిర్వహకుడు) లేదు. పాఠశాలకు అవసరాలు తీర్చే సహాయకుడు (అటెండర్) కూడా లేకపోవడంతో విద్యార్థులే ఆ విధులను నిర్వర్తిస్తున్నారు. స్వీపర్ లేకపోవడంతో తరగతి గదుల శుభ్రత విద్యార్థుల వంతే ఏర్పడింది. పాఠశాల పరిసరాలు చెత్తా చెదారంతో నిండుకుంటున్నది. విద్యార్థుల దాహార్తిని తీర్చుడానికి త్రాగునీరు వసతి లేదు, మధ్యాహ్నా భోజనం వండేందుకు కిచెన్ షెడ్డు సరైన వసతులు లేక మమ అనిపిస్తున్నారు. విద్యార్థులు కూర్చుని మధ్యాహ్నం భోజనం చేసేందుకు కూడా ఎక్కడా సరైన స్థలం కరువైంది. రంగులు వెలిసి భవనం పూర్తిగా అంధవికారకరంగా దర్శనం ఇస్తున్నది. దాతల సహకారంతో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డు గదులు ఎండా కాలంలో విద్యార్థులను హీటెక్కిస్తున్నాయి. వానా కాలంలో జల్లులు లోపలికి వస్తూ విద్యార్థులను తడిపేస్తున్నాయి. చలికాలంలో వణికిస్తున్నాయి. శిథిల భవనంలోనే పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, స్టాఫ్ రూంలను భయం, భయంగా ఉపయోగించుకుంటున్నారు. ఇది ఇలా ఉండగా బస్టాండ్ ఉన్నత పాఠశాలకు సిబ్బంది కొరత మరింత ఆందోళన రేకెత్తిస్తుంది. గత మూడు సంవత్సరాలుగా పాఠశాలకు ప్రత్యేక సోషల్ టీచర్ లేకపోవడం విద్యార్థులను మరింతగా వేధిస్తున్నది. ఉన్న సిబ్బందితో సోషల్ సబ్జెక్టును బోధిస్తూ కాలం వెళ్ళదీస్తున్నా అది భవిష్యత్తులో తీరని నష్టాన్ని చేకూర్చుతుందంటున్నారు. ఈఏడాది ఆరంభం నుండి ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ కూడా దూరంకావడంతో విద్యార్థినులు దానికీ దూరమయ్యామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా అనేక సమస్యలు పాఠశాలను వేధిస్తున్నాయి. సిబ్బందే తాత్కాలిక స్వీపర్‌ను ఏర్పాటు చేసుకుని కాలం వెళ్ళదీస్తున్నారు. విద్యాశాఖాధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడంతో విద్యార్థుల భవిష్యత్తుపై అంధకారం నెలకొందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సౌకర్యాలు లేక పేద విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. కనీస అవసరాలు తీర్చుకోవడానికి సైతం విద్యార్థిని విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు. అడుగడుగున సమస్యలతో కాలం వెళ్ళబుచ్చుతున్న విద్యార్థులు చదువులలో మాత్రం ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రుల నమ్మకాన్ని, ఉపాధ్యాయుల గౌరవాన్ని కాపాడుతున్నారు. పట్టించుకోవలసిన పాలకులు, అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడంతో ఏళ్ళ తరబడిగా పాఠశాల సమస్యల వలయంలో చిక్కుకుని కాలం వెళ్ళదీస్తున్నది. సమస్యల సుడిగుండంలో చిక్కుకున్న పాఠశాలను పాలకులు, అధికారులు పట్టించుకుంటే పేద విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని, అలాగే పట్టణంలోని ఇతర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొత్త అడ్మిషన్ల ఒత్తిడి కూడా కాస్త తగ్గుతుందని విద్యాభిమానులు, విద్యార్థి సంఘాలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పట్టణం నడిబొడ్డున ఉన్న పాఠశాల కావడంతో ఆమనగల్లు పట్టణంలోని పలు కాలనీలతోపాటు, చుట్టు ప్రక్కల గ్రామాల పేద విద్యార్థులకు ఈబడి ఎంతగానో సౌకర్యవంతంగా ఉండనుందని విద్యాభిమానులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. పాలకులు, అధికారులు సమన్వయంతో ముందుకు వచ్చి పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



పెచ్చులు రాలి ప్రమాదకరంగా కనిపిస్తున్న పైకప్పు



కనీస అవసరాలకు పనికి రాని మరుగుదొడ్లు

## క్రీడా ప్రాంగణాల పట్ల అధికారులు శ్రద్ధ చూపాలి

**-అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
తెలంగాణ క్రీడా ప్రాంగణాలకు, పల్లె ప్రకృతి వనాలకు శిఖం, చెరువుల భూ ములను కేటాయించకూడదని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రకృతి వనాలు తెలంగాణ క్రీడ ప్రాంగణాల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పల్లె ప్రకృతి వనాలు, తెలంగాణ క్రీడా ప్రాంగణాల ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపించి పూర్తి చేయాలని ఆయన తెలిపారు. రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమాలను ప్రాధాన్యత క్ర మంలో చేపట్టి పనులు పూర్తి చేయాలని ఆయన తెలిపారు. ఇప్పటికి భూముల ను కేటాయించని తహసీల్దారులు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన స్థలాన్ని గుర్తించి అప్పజెప్పాలని ఆయన ఆదేశించారు. గ్రామ కంటాల్లో భూమి ఉన్నట్లయితే అలాంటివి గుర్తించి క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు కృషి చేయాల ని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడా ప్రాంగణాలు పూర్తి అయినా పిదప క్రీడా పరికరాలను కూడా సమకూరుస్తున్నట్లు ఆయన తెలిపారు. క్రీడా ప్రాంగ ణాలకు అటవీ భూములు కాకుండా ప్రత్యామ్నాయంగా వేరే భూములను గు ర్తించి పనులను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలకు స్థలం లేనట్లయితే పాఠశాలల ఆవరణలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చొరవ చూపాలని ఆయన తెలిపారు. నాణ్యత లోపం లేకుండా పను లు జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటిప్పుడు పర్యవేక్షించాలని సూచిం చారు. క్రీడా ప్రాంగణాలను ఎప్పటికప్పుడు గ్రామపంచాయతీలు బాధ్యత తీసు కొని శుభ్రంగా ఉండేలా నిర్వహణ చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సం బంధిత అధికారులు సూచించారు. ప్రైవేట్ వెంచర్లలో 10శాతం భూమిని క్రీడా ప్రాంగణాలకు కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూ చించారు. ఈ సమీక్ష సమావేశంలో డిఆర్‌డిఓ కృష్ణన్ జడ్పిసీఈఓ జానకి రెడ్డిన, జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్, ఆర్డిఓ విజయ్ కుమారి, తహసీ ల్దారులు, ఎంపిడివోలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## విదేశాల్లో విద్య కోర్సుల కోసం దరఖాస్తుల స్వీకరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 6, ప్రభాతవార్త**
విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులను అభ్యసించటానికి సిఎం ఓవర్సీస్ స్కాలర్‌షిప్స్, ఆర్థికసహాయం మంజూరు కోసం అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థుల నుంచి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు కోరుతున్నట్లు మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కె.నవీన్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. విదేశీ విశ్వవిద్యాలయాల్లో పోస్టు గ్రాడ్యుయేషన్, డాక్టోరల్ కోర్సులలో 1ఆగస్టు2022నుంచి 31డిసెంబరు 2022వరకు ప్రవేశం పొంది అన్ని అర్హత ప్రమాణాలను పూర్తి చేసిన విద్యార్థులు వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇ.పాస్‌పోర్టల్ తెరిచే జనవరి 3నుంచి నుంచి ఈ నెల 23వ తేదీ సాయంత్రం 5గంటలలోపు ధరఖాస్తులు చేసుకోవాలని, దీనికి సంబంధించి హార్డ్‌కాపీలను మేడ్చల్ జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో అవసరమైన పత్రాలను సమర్పించటానికి ఈ నెల 31వ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. అన్ని స్కీమ్ వివరాలు, ధరఖాస్తు చేయాల్సిన దేశాలు, అర్హతలు, ఎంపిక కోసం తప్పనిసరి అవసరాలు విధానం ఈ-పాస్ వెబ్‌సైట్‌లో చూపబడినట్లు తెలిపారు. వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి, జిల్లా కార్యాలయం 9492037940, 9000 168256లో మరిన్ని వివరాలకు సంప్రదించవచ్చని ఆయన వివరించారు.

## గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో ఉపాధ్యాయుల ప్రేమాయణం

-ఆ ఇద్దరి టీచర్ల వ్యవహారంతోనే ఆదర్శ పాఠశాల అప్రతిష్ట పాలు

-టీచర్ల ప్రవర్తన పట్ల విద్యార్థుల ఆందోళన

-ఇద్దరు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓకు పిర్యాదు

**పెద్దేముల్, జనవరి 6, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో ఇద్దరు ఉపాధ్యాయుల మధ్య నడుస్తున్న ప్రేమ వ్యవహారము పాఠశాలను అప్రతిష్ట పాలు చేస్తుందని విద్యార్థులు, సిబ్బంది ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో సుమారు 414మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వారికి ప్రతి రోజు విషయాల వారిగా 17 మంది ఉపాధ్యాయులు పాఠాలను బోధిస్తున్నారు. విద్యాబుద్దులు నేర్పించవలసిన ఉపాధ్యాయులు గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో వారి వృత్తి ధర్మాన్ని మరిచి ప్రెమయాణంలో మునిగి తేలుతు విద్యార్థులతో జీవితాలతో చెలగాటము ఆడుతు వారి భవిషత్తును అంధకారంలోకి నెట్టెస్తున్నారు. ప్రెమాయణ సంఘటనలు పలుమార్లు ఎక్కడపడితే అక్కడ జరుగుతున్నాయని విద్యార్థులు ప్రిన్సిపాల్ గాయత్రి దృష్టికి తీసుకొచ్చారు. విద్యార్థులు చెప్పిన అంశాన్ని ప్రిన్సిపాల్ పెడచెవిన పెట్టడమే కాకుండా సదరు ఉపాధ్యాయులపై ఎలాంటి క్రమశిక్షణ చర్యలు తీసుకుపోగా వారికి వత్తాసు పలుకుతు చోద్యం చూసారు. మరోవైపు తోటి ఉపాధ్యాయులే ప్రేమ వ్యవహారం నడిపిస్తున్న ఆ ఇద్దరి ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని లిఖిత పూర్వకంగా ఎంఈఓ వెంకటయ్యకు పిర్యాదు చేసారు. రెండు రోజుల క్రితం ఆగ్రహించిన విద్యార్థులు పాఠశాలలో జరుగుతున్న టీచర్ల మధ్య ప్రేమ వ్యవహారం, మధ్యాహ్న భోజనం, ప్రిన్సిపాల్ ప్రవరిస్తున్న తీరు, ఇతర సమస్యలపై తాండూరు -జహీరాబాద్ ప్రధాన రొడ్డుపై బైఠాయించి పెద్దఎత్తున ఆందోళన చేయగా విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు విద్యార్థులకు మద్దతు తెలుపుతు పాఠశాల ప్రిన్సిపాల్‌తో పాటు సిబ్బందిని పలు సమస్యలపై నిలదీశారు. ఇదిలా ఉండగా ప్రిన్సిపాల్ గాయత్రి విద్యార్థుల పట్ల కుల వివక్షతో ప్రవరిస్తున్న తీరును విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు పలువురు నిరసిస్తున్నారు. పాఠశాలలో పరిస్థితులు ఓ వైపు ఇలా ఉంటే మరో వైపు సదరు ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రము విరామ సమయాలలో రాసలీలలను కొనసాగిస్తు విద్యార్థులకు పలు రకాలు ఇబ్బందులను కలుగ చేస్తున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల రాసలీలలు చూడలేక ఎవరికి చెప్పుకోలేక ముక్కుపై వేలేసుకుంటున్నారు. పాఠశాలలో రాస లీలలకు పాల్పడుతున్న ఆ ఇద్దరి ఉపాధ్యాయులపై క్రమశిక్షణ చర్యలు తీసుకొని వారిని విధుల నుంచి తొలగించి పాఠశాల ప్రతిష్టను, విద్యార్థుల భవిషత్తును కాపాడాలని ఆ దిశగా ఉన్నతాధికారులు వీలైనంతా త్వరగా చర్యలు చేపట్టాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆయా గ్రామాల ప్రజలు, తోటి సిబ్బంది, విద్యార్థి, కుల సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.



రొడ్డుపై ధర్నా చేస్తున్న విద్యార్థులు (ఫైల్ ఫోటో)

## కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 5, (ప్రభాతవార్త) :**
రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు శుక్రవారం కలెక్టరేట్ కార్యాయలంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు డెమో వీడియో సమీక్ష సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... జిల్లాలో కంటి వెలుగు రెండో విడత కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని అన్నారు. జనవరి 18 నుంచి ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకం ప్రారంభం కానుందని, 18 ఏళ్ల దాటిన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించటే పథకం ముఖ్య ఉద్దేశమని ఆమె పేర్కొన్నారు. ఈనెల 9వ తేదిన మున్సిపల్ కార్పోరేషన్‌లలో, మున్సిపాలిటీలలో, మండల స్థాయిలలో, 10వ తేదిన గ్రామ పంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన సదస్సులు నిర్వహించాలని సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు సూచించారు. కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమం జనవరి 18 నుంచి 30వ తేది వరకు కొనసాగుతుందని అన్నారు. కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరం అవసరమైన వారికి అద్దాలు ఇవ్వడం, లేదా వారు తీసుకోవాల్సిన పోషకాహారాలు, జాగ్రత్తలు సూచించడం జరుగుతుందని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టలేదని ఆమె గుర్తుచేశారు. ఇది కేవలం ఒక కంటి వెలుగు కార్యక్రమమే కాదు, నిరుపేదల జీవితాల్లో వెలుగు నింపే కార్యక్రమమని అన్నారు. గ్రామాల వారిగా ఏ రోజు క్యాంపు నిర్వహిస్తారు అనే విషయం సర్పంచులు తప్పనిసరిగా డప్పు చాటింపుల ద్వారా ప్రజలకు సమాచారాన్ని అందించాలని సూచించారు. గ్రామ పంచాయతీ పక్కన హ్యాబిటేషన్స్ ఉండి అక్కడ ఎక్కువ మంది ప్రజలు ఉంటే, ఆ ప్రాంతంలోనే క్యాంపు నిర్వహించాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటి వెలుగు పథకం మొదటి దశ బ్రహ్మాండంగా విజయవంతం అయిందని, అదేవిధంగా రెండవ విడత కార్యక్రమంలో ఎక్కడ కూడా సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు అధికారులు ప్రజాప్రతినిధులు పర్యవేక్షిస్తూ ఉండాలని కోరారు. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా సీఎం కేసీఆర్ వైద్య రంగంలో విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని మంత్రి అన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతిఅని, కనీసం దవాఖానలకు వెళ్లలేని పరిస్థితుల్లో ఉన్న ఎంతో మంది పేదలు, అభాగ్యుల జీవితాల్లో కంటి వెలుగు ద్వార వెలుగులు నింపుతున్నారని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్ మాట్లాడుతూ... జిల్లాలో 558 గ్రామ పంచాయతీలు, 23 జీహెచ్‌ఎంసీ వార్డులు, యూఎల్‌బీసీలు 358 మొత్తం 965 హబిటేషన్‌లలో కంటి వెలుగు శిబిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని దీనికై 80 బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని, కంటి వెలుగు సోమవారం నుంచి శుక్రవారం వరకు మాత్రమే నిర్వహించడం జరుగుతుందని, శని, ఆదివారాలలో, సెలవు రోజుల్లో నిర్వహించడం జరగదని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమమును ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరినాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సురభీ వాణిదేవి, దయానంద్‌గుప్తా, పట్నం మహేందర్‌రెడ్డి, శాసన సభ్యులు కాలే యాదయ్య, మంచి రెడ్డి కిషన్‌రెడ్డి, అరికెపూడీ గాంధీ, సుదీర్‌రెడ్డి, ప్రకాష్‌గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు, జిల్లా పరిషత్ సీఈఓ దిలీప్‌కుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్‌రెడ్డి, పీడీ డీఆర్‌డీఏ ప్రభాకర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సబితాఇంద్రారెడ్డి.

## మన ఊరు-మన బడిలో ఎంపికైన పాఠశాలలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**-జిల్లా కలెక్టర్ నిఖిల**

**వికారాబాద్, జనవరి 06, ప్రభాతవార్త:**
మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా మండలానికి రెండు చొప్పున ఎంపికైన మాడల్ పాఠశాలలు వారం రోజులలో ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఇంజనీరింగ్, విద్యాశాఖ అధికారులతో మండలాల వారిగా మన ఊరు-మన బడి పాఠశాలల పనుల పురోగతిపై జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు-మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. మండలానికి రెండు చొప్పున ఎంపిక చేసిన మాడల్ పాఠశాలలు వారం రోజులలో కలరింగ్ వేయడంతో పాటు ఇతర అన్ని హంగులతో పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. నిర్దేశించిన సమయంలో పనులు పూర్తి చేయకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రేణుక దేవి, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలోమాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నిఖిల

## కీసరగుట్ట దేవస్థాన నూతన చైర్మన్‌గా తటాకం రమేష్‌శర్మ



కీసరగుట్ట నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న తటాకం రమేష్‌శర్మ



నూతన చైర్మన్ తటాకం రమేష్‌శర్మను ఆశీర్వదిస్తున్న వేద పండితులు

**కీసర, జనవరి6, ప్రభాతవార్త:**
తెలంగాణాలోనే సుప్రసిద్ధ శైవక్షేత్రమైన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వస్వామి దేవస్థాన నూతన చైర్మన్‌గా తటాకం రమేష్‌శర్మ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ ప్రనీత్‌కుమార్‌లు దేవస్థాన మహామండపంలో ఆయనచే ప్రమాణ స్వీకారం చేయించారు. నిన్నటి వరకు చైర్మన్‌గా కొనసాగిన తటాకం ఉమాపతిశర్మ, తటాకం రమేష్‌శర్మకు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ అందరి సహకారంతో ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. కీసరగుట్ట ఆలయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంపి రేవంత్‌రెడ్డిల సహకారంతో ఆలయాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గత ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో జరిగిన లోటుపాట్లను దృష్టిలో పెట్టుకుని ఈ ఏడాది బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ట్రస్టుబోర్డు సభ్యులు, దాతల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానన్నారు. రామలింగేశ్వరుని ఆశీస్సులతో దేవాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి, భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరద్‌చంద్రారెడ్డి, వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్, ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ, సర్పంచ్ నాయకపు మాధురి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నక్క ప్రభాకర్‌రెడ్డి, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్ సర్పంచ్‌లు పిడిశెట్టి పెంటయ్య, పుట్ట రాజు ముదిరాజు, మోర విమల నాగరాజు, ఎంపిటిసి నారాయణశర్మ, కీసర ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, ట్రస్టుబోర్డు సభ్యులు, నాయకులు తదితరరులు పాల్గొన్నారు.

## శబరివెళ్లిన అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు



శబరిమల వెళ్తున్న అయ్యప్ప ఆలయ కమిటీ సభ్యులు

**నందిగామ జనవరి6,ప్రభాతవార్త :** కొలిచే భక్తుల కొంగు బంగారమై ఆశేష భక్తజనావళిని విశేషంగా ఆకట్టుకుంటున్న నందిగామ అయ్యప్ప దేవాలయ కమిటీ సభ్యులు శుక్రవారం శబరిమల దైవదర్శనం కోసం వెళ్లారు.గురుబ్రహ్మ శ్రీ సతీషన్ నాయర్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలనంతరం గురుస్వామి ఆశీస్సులు తీసుకొని శబరికి పయనమయ్యారు.అయ్యప్ప స్వామి నూతన ఆలయ నిర్మాణ పనుల్లో,నిత్యాన్నదానం కార్యక్రమంలో అయ్యప్ప భక్తులకు విశేష సేవలందించారు.దేవాలయం పూజల్లో నిత్యకైకర్యాల్లో అనునిత్యం సేవలందించిన అయ్యప్ప ఆలయ కమిటీ సేవకులను గురుస్వామి సతీషన్ నాయర్ ఆశీర్వదించి దీవించి సాగనంపారు.శబరిమల వెళ్లిన వారిలో నందిగామ మాజీ ఉప సర్పంచ్ చించోటి కృష్ణా గౌడ్,ఉమ్మెం తాల స్వామి,కృష్ణ యాదవ్,బి.జంగయ్య గౌడ్,నర్సింలు, తదితరులున్నారు.

## 9న సర్పంచ్‌ల సమస్యలపై కాంగ్రెస్ ధర్నా

**-ధర్నాకు సంఘీభావం తెలపాలని సర్పంచ్ పిలుపు**

**నందిగామ జనవరి6,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్‌ల సమస్యల మీద ఈ నెల 9వ తేదిన ఇందిరాపార్కు ధర్నా చౌక్ వద్ద టిపిసిసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నట్లు ,ఈ మహాధర్నాకు సర్పంచ్‌లందరూ అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని నందిగామ మండలం మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి పిలుపునిచ్చారు.ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ రెండవ తేదిన ధర్నా చేపడితే రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ నేతలను అడ్డుకొని అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు.పోలీసుల చేత అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమని,ప్రభుత్వానికి భయం లేకపోతే ఎందుకు అడ్డుకున్నారని ఆయన ప్రశ్నించారు.ధర్నాచౌక్ ఉన్నదే ధర్నాలు చేసుకోవడాని కన్నారు.కాంగ్రెస్ హయాంలో ధర్నాలు అడ్డుకుంటే తెలంగాణ రాష్ట్రం వచ్చేదా? అని ప్రశ్నించారు.ధర్నాకు అనుమతి ఇవ్వాలని కోర్టు తీర్పుని వ్వడం విజయ సూచికమన్నారు.కోర్టు సూచనల ప్రకారం జనవరి తొమ్మిదవ తేదిన ధర్నా నిర్వహిస్తున్నామన్నారు.రాష్ట్రంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు భారీ సంఖ్యలో హాజరై సంఘీభావం తెలపాలని పిలుపునిచ్చారు.

## విఎస్ఆర్ -2023 క్యాలెండర్ ఆవిష్కరణ



**తలకొండపల్లి జనవరి6,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో విఎస్ఆర్ ఇంజనీరింగ్ వర్క్స్ యాజమాని వానరసి వెంకటేష్ ఆధ్వర్యంలో 2023 క్యాలెండర్‌ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వానరాసి వెంకటేష్,కార్యదర్శి శరత్,వార్డు సభ్యులు యాదయ్య,ఎన్.శేఖర్,విఆర్ కిరన్,ఎం ఆంజనేయులు, విజయ్,తిరుపతి,మల్లేష్,చెన్నయ్య,పరందాములు,గ్రామస్తులు,పాల్గొన్నారు

## బిజెపి కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సాయం



**చౌడాపూర్ జనవరి6,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మరికల్ గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ కార్యకర్త అగ్రహారం సత్తయ్య మరణించారు.మండల బిజెపి అధ్యక్షుడు బందయ్య ద్వారా సమాచారం తెలుసుకున్న కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరిగి నియోజకవర్గం నాయకులు మారుతి కిరణ్ గౌడ్, మరికల్ గ్రామానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు.కార్యకర్తలకు అండగా ఉంటానని,బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో మండల ప్రధాన కార్యదర్శి రాజశేఖర్,నరేష్,కృష్ణాజీ,ఆంజనేయులు, వెంకటేష్,చెన్నయ్య, జనార్ధన్,అనిల్,మల్లేష్,నరేందర్,పలువురుకార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడికి పరామర్శ

**చౌడాపూర్ జనవరి6,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీకి చెందిన మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు మాసయనయ అనారోగ్య కారణాలతో ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్ కుమార్ శుక్రవారం మాసయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మాసయ్యకు ధైర్యం నింపారు. పరామర్శించిన వారిలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్స్ వెంకటయ్య గౌడ్, సలీం, రాము ఉన్నారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్‌ఫండ్

**ఆమనగల్లు, జనవరి06, ప్రభాతవార్త:** పేదల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో దోహద పడుతుందని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట గిరియాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రిలీఫ్‌ఫండ్ సహాయంతో పేదలకు కార్పోరేట్ స్థాయి వైద్యం లభిస్తుందని, ప్రత్యేక రాష్ట్రంలో సహాయనిధి చేయూత వేగవంతంగా కొనసాగుతుందని గిరియాదవ్ తెలిపారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ గేట్ తండాకు చెందిన మేఘావత్ నీల లక్ష్మణ్ అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొంది కోలుకుంది. ఈసంధర్భంగా ఆమె స్థానిక అధికార పార్టీ నేతల ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంది. ఈమేరకు నీల లక్ష్మణ్‌కు ప్రభుత్వం రూ. 20వేలు మంజూరయ్యాయి. ఈమేరకు శుక్రవారం ఆమనగల్లు పట్టణంలో నీల కుటుంబసభ్యులకు చెక్కును స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో ఇస్లావత్ చందు, వంకేశ్వరం భీమయ్య, నరేందర్‌నాయక్, తోట కృష్ణయాదవ్, కాలె విక్రమ్, కంబాలపల్లి అల్లాజి, సురేష్, శ్రావణ్, జంతుక గిరి, నగేశ్ తదితరులు ఉన్నారు.



చెక్కును అందజేస్తున్న వైస్ చైర్మన్ తోట గిరియాదవ్

# అంకుశాపూర్‌లో బీటీ రోడ్డు నిర్మాణానికి మంత్రి మల్లారెడ్డి శంకుస్థాపన

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:** దాదాపు 40 లక్షల నిధులతో నిర్మించే బీటీ రోడ్లకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి కొబ్బరికాయ కొట్టి శిలాఫలకం ఆవిష్కరించారు. ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామంలో శుక్రవారం జరిగిన కార్యక్రమానికి మంత్రి హాజరై బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. అంకుశాపూర్ నుండి ఎన్ఎఫ్‌సీ నగర్ వరకు ఘనాపూర్ పంచాయతీ పరిధిలోని ఫకీర్ టెక్యా వరకు, మక్త గ్రామంలో రోడ్లకు ఒకే దగ్గర శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మల్లారెడ్డితో పాటు జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, ఎంపీడీవో వై. అరుణ, గ్రామ సర్పంచ్ కొమ్మిడి జలజ సత్యనారాయణ రెడ్డి, ఎంపీటీసీ కె. శోభారాణి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కె. అంజిరెడ్డి, సర్పంచులు ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, కాలేరు సురేశ్, కొంతం వెంకట్ రెడ్డి, బద్దం గోపాల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ చింతకింది బాలమణి, ఎలుసాని అయిలయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, డొంకెని బిక్షపతి గౌడ్, పన్నాల కొండల్‌రెడ్డి, ఎన్. రమేశ్, బొడిగె శ్రీనివాస్ గౌడ్, బొడ్డు నాగార్జున, చింతకింది వేణుగోపాల్, కందుల కుమార్, కే. వీరేశం, డొంకెని శంకర్ గౌడ్ ఎరుకల దుర్గరాజు గౌడ్ పాల్గొన్నారు.



అంకుశాపూర్‌లో 40 లక్షల నిధులతో నిర్మించే బీటీరోడ్డుకు శిలాఫలకం ఆవిష్కరించిన రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి.

# షీ టీంపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలి

**-విద్యార్థినులు వేధింపులకు గురైతే షీటీంకు ఫిర్యాదు చేయాలి**
**-షీ టీం చేవెళ్ల సర్కిల్ ఎఎస్ఐ పద్మ**



మహిళ భద్రతపై ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

**చేవెళ్ళ, జనవరి 6, ప్రభాతవార్త** షీ టీంపై ప్రతి ఒక్కరు అవగాహన కల్గి ఉండాలని షీ టీం చేవెళ్ల సర్కిల్ ఎఎస్ఐ పద్మ సూచించారు.శుక్రవారం చేవెళ్ల మండలం కమ్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైబరాబాద్ కమీషనర్ స్టీఫేన్ రవీంద్ర అదేశాల ప్రకారం షీ టీంపై అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం చేవెళ్ల సర్కిల్ ఎఎస్ఐ పద్మ మాట్లాడుతూ పాఠశాల విద్యార్దినులు ఎవరైన వెదింపులకు గురైతే తమకు పిర్యాదులు చేయాలన్నారు. ఎ సమయంలోనైనా విద్యార్థినులకు సమస్యలు ఎదురైన తమను సంప్రదించాలన్నారు. మహిళలు, విద్యార్థినులు ఎవరైన వెదింపులకు గురైతే వారు సైబరాబాద్ కమీషనరేట్ వాట్స్‌నంబర్ 9490617444కు, చేవెళ్ల డివిజన్ షీటీం నంబర్ 87126 63673కి పిర్యాదు చేయాలని సూచించారు. యుక్తవయస్సుకు వచ్చిన తరువాతనే అడపిల్లలు పెళ్లిళ్ల చేసుకోవాలన్నారు. షీటీంకు పిర్యాదు చేసిన విద్యార్థినుల, మహిళల సమాచారంను గోప్యంగా ఉంచుతామని, పిర్యాదు చేసేందుకు మహిళలు ముందుకు రావాలన్నారు.సోషల్ మిడియాలో జరుగుతున్న మోసాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. సెంటర్ ట్రాఫీక్ రూల్స్, సైబర్ క్రైం,అపరేషన్ స్మయిల్ తదితర వాటిపై అవగాహన కల్గిఉండాలన్నారు.విద్యార్దులు తమ లక్షసాధనకై కృషి చేయాలన్నారు. ఉన్నత చదువుల కోసం కళలు కనాలన్నారు.విద్యార్దులు తమ తల్లిదండ్రుల మాటలు వినాలన్నారు. ఈ కార్యక్రమలో స్కూల్ ప్రధానోపాద్యాయుదు సురదీర్, ఉపాద్యాయులు,షీటీం అధికారులు తదితరులు పాల్గోన్నారు.

## రిపబ్లిక్‌డే క్యాంపుకు ఏయూ విద్యార్థులు



గణత ంత్ర దినోత్సవ క్యాంప్‌కు ఎంపికైన ఏయూ ఎన్‌సీసీ క్యాడెట్‌లు ఉషస్విని, లక్ష్మివైష్ణవి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంకు చెందిన ఇద్దరు విద్యార్థులు గణతంత్ర దినోత్సవం శిబిరానికి ఎంపికయ్యారు. న్యూఢిల్లీలో జరుగనున్న గణతంత్ర దినోత్సవ క్యాంపు–2023లో పాల్గొనడానికి ఏయూ నుంచి ఇద్దరు ఎన్‌సీసీ క్యాడెట్లకు అధికారులు అవకాశం కల్పించారు. ఈసీఈ విభాగం నుంచి సిడిటి ఎ.ఉషస్విని, మెకానికల్ విభాగం నుంచి ఎస్‌జిటి లక్ష్మివైష్ణవిలు క్యాంపుకు ఎంపిక కావడం పట్ల వర్సిటీ దికారులు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు శుక్రవారం ఏయూలో ఇద్దరు విద్యార్థులను, ఎన్‌సీసీ అధికారి సి.మల్లేశలను చైర్మన్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సీఈఓ నీలిమ, వీసీ రామచంద్రం, రిజిస్ట్రార్ సైదాసమీన్‌పాతిమాలు అభినందించారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి: ఈటల



ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే రాజేందర్

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** హుజురాబాద్ శాసనసభ్యులు ఈటల రాజేందర్‌ను శుక్రవారం ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి కలిశారు. హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ప్రభారీగా ఎంపిపి సుదర్శన్‌రెడ్డిని అధిష్టానం నియమించగా ఆయన ఈటలను మర్యాదపూర్వకంగా కలిసి వచ్చారు. ఈసందర్భంగా ఈటల, ఎంపిపిని శాలువా కప్పి సన్మానించారు. పార్టీ అభివృద్ధికి అందరి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా యువమోర్చ అధ్యక్షులు పవన్‌రెడ్డి, వార్డుసభ్యులు బేలె సురేశ్, నాయకులు ప్రవీణ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

**..జడ్పీ సిఇఓ దేవసహాయం**





మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ కార్యాలయం దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 6, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం జరుగుతుందని మేడ్చల్ జిల్లా పరిషత్ సిఇఓ దేవసహాయం పేర్కొన్నారు. మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి అధ్యక్షతన జడ్పీ సర్వసభ్య సమావేశం శనివారం ఉదయం 11గంటలకు జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి సంబంధిత అధికారులు మాత్రమే సకాలంలో తమ శాఖలకు సంబంధించి పూర్తి సమాచారంతో పాల్గొనాలని ఆయన సూచించారు. అయితే దీనిలో జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్ హరీశ్, అదనపు కలెక్టర్లు నర్సింహ్మారెడ్డి, అభిషేక్ ఆగస్త్య, ఎంపి, ఎమ్మెల్సీలు, జడ్పీవైస్‌చైర్మన్, మండలాల జడ్పీటిసిలు, ఎంపిపిలు, జిల్లా కోఆప్షన్‌సభ్యులు, ప్రజాప్రతినిధులు, జిల్లా నామినేటెడ్ చైర్మన్లు, డిసిఎంఎస్ వైస్‌చైర్మన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొననున్నారు. జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలపై అభివృద్ధితో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వాటి అమలు, పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారులు శాఖల వారీగ చర్చించనున్నారు. జిల్లాలో నెలకొన్న సమస్యలపై జిల్లా సంబంధిత శాఖల అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించే అవకాశాలు ఉన్నాయి. మండలాల వారీగ అభివృద్ధి పనులపై జడ్పీ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులపై కూడ, అవసరం ఉన్న పనులను కూడ జడ్పీ సర్వసభ్య సమావేశం దృష్టికి జడ్పీటిసిలు,ఎంపిపిలు,కోఆప్షన్‌సభ్యులు తీసుకరానున్నారు.

## స్కీంవర్కర్లకు రూ.26 వేలు వేతనం చెల్లించాలి



ఘట్‌కేసర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న సీఐటీయు నాయకులు, స్కీంవర్కర్లు

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం స్కీంలను ప్రైవేట్ చేయాలనే యోచనను ఉపసంహరించుకోవాలని సిఐటియూ మండల కార్యదర్శి ఎన్.సభిత డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్‌లో శుక్రవారం సీఐటియూ ఆధ్వర్యంలో స్కీంవర్కర్లు నిరసన తెలిపారు. స్కీంవర్కర్లకు కనీస వేతనం రూ.26,000లు ఇవ్వాలని కోరుతూ సిఐటియు దేశవ్యాప్త పిలుపులో భాగంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద కొద్దిసేపు రస్తారోకో జరిపి నిరసన వ్యక్తం చేశారు. మధ్యాహ్నభోజన పథకం కార్మికులకు ప్రభుత్వం కోడిగుడ్డు రూ.4.90లకు మాత్రమే ఇస్తుందని బయట కొనుగోలు చేయడానికి రూ. 6లు చెల్లించాల్సి వస్తుందన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగణంగా విద్యార్థులకు ఇచ్చే మోనూ చార్జీలు పెంచాలని రాజకీయ ఒత్తిడిలు లేకుండా చూడాలన్నారు. స్కీంవర్కర్లకు ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని సభిత డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మధ్యాహ్నభోజన మండల అధ్యక్షురాలు బి.పుష్ప, ప్రధానకార్యదర్శి ఆర్. శీను, ఉపాధ్యక్షురాలు బి.సంతోష , సహాయ కార్యదర్శి ఎం.పద్మ, పి.యాదమ్మ, పి.ఈశ్వరయ్య, ఆర్. జ్యోతి, డి.ధనలక్ష్మి, శివరాణి, ట్రాన్స్‌ఫోర్ట్ యూనియన్ ప్రధానకార్యదర్శి కడమంచి యాదగిరి, చంద్రమోహన్, సిఐటియు మండల నాయకులు కె.చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 9వ తేదీన అల్వాల్ ప్రభుత్వ ఐటిఐలో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటీస్ మేళా : ప్రిన్సిపల్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 6, ప్రభాతవార్త** మేడ్చల్ జిల్లా పరిధిలోని అల్వాల్‌లోని ప్రభుత్వ ఐటిఐలో ఈ నెల 9వ తేదీన ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటలవరకు ప్రధానమంత్రి అప్రెంటీస్ మేళా జరుగుతుందని ఆ ఐటిఐ ప్రిన్సిపల్, కన్వీనర్ పి.శంకరయ్య పేర్కొన్నారు. ఉమ్మడి రంగారెడ్డి పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఐటిఐ పాస్ అయిన యువతీ,యువకులు ట్రైనింగ్ కొరకు ఆసక్తి గల యువతీ,యువకులు అప్రెంటీస్ మేళాకు హాజరు కావాలని సూచించారు. ఈ మేళాలలో ప్రభుత్వ సంస్థలు బిఈఎల్, ఏరోస్పేస్,మెకానికల్ ప్రొడక్షన్, ఆటోమొబైల్ సర్వీస్, మీద సర్వేడ్రైవ్స్, వేం టెక్నాలజీ, రానే ఇంజన్‌వాల్స్,గార ఏరోస్పేస్,లింక్‌వెల్, తెసంక్రూప్ ఇండస్ట్రీస్ ఇండియాలు మొత్తం 20నుంచి 40కంపెనీల వరకు పాల్గొంటున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఒరిజినల్, జిరాక్స్ కాపీ సర్టిఫికెట్స్, బయోడెటా తీసుకుని పైన పేర్కొన్న అప్రెంటీస్ మేళాకు హాజరు కావాలని సూచించారు. దీని గురించి అప్రెంటీస్ అడ్వజర్ పి.మోహన్‌బాబు ఫోన్ 9440200776, శ్రీనివాసులు ఫోన్ నెంబరు 7799472000 లను ఉదయం 10నుంచి సాయంత్రం 5గంటల వరకు సంప్రదించగలరని ప్రిన్సిపల్,కన్వీనర్ పి.శంకరయ్య సూచించారు.

## జిల్లాలోని జర్నలిస్టులకు,కుటుంబ సభ్యులకు ఆరోగ్యపరీక్షలు,చికిత్సలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జనవరి 6, ప్రభాతవార్త** మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని జర్నలిస్టులకు వారి కుటుంబ సభ్యులకు అన్ని రకాల ఆరోగ్యపరీక్షలు, చికిత్సలు అరుంధతి ఇన్సిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ హాస్పిటల్ (మల్టిస్పెషాలిటీ హాస్పిటల్‌లో)లో అందజేస్తామని బిఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టియుడబ్ల్యుజె అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామరెడ్డిలు పేర్కొన్నారు. శుక్రవారం మర్రి రాజశేఖర్‌రెడ్డి నివాసానికి జిల్లా యూనియన్ కమిటీ ఆధ్వర్యంలో వెళ్లి కలిశారు. వారానికి రెండు లేదా మూడు రోజుల పాటు జిల్లాలోని జర్నలిస్టులకే ఆరోగ్యపరీక్షలు, ఒకటి లేదా రెండు నియోజకవర్గాల వారీగ ఆసుపత్రికి వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఈ నెల 11వ తేదీన జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని జర్నలిస్టులకు అన్ని రకాల పరీక్షలు చేయించేందుకు నిర్ణయించటం జరిగిందన్నారు. తరువాత ప్రతి బుధవారం, శుక్రవారం లేదా అవసరాన్ని బట్టి ఆరోగ్యసేవలు పొందవచ్చన్నారు. జిల్లాలోని అన్ని ప్రెస్‌క్లబ్‌ల వారు జర్నలిస్టులకు సమాచారం అందించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు.



మేడ్చల్ జిల్లా జర్నలిస్టుల కోసం హాస్పిటల్‌లో ఆరోగ్యపరీక్షలు,చికిత్సల కోసం బిఆర్ఎస్ నాయకులు మర్రి రాజశేఖర్‌రెడ్డిని కలిసిన జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాల్‌రాజ్,ప్రధాన కార్యదర్శి దొంతుల వెంకట్రామ్‌రెడ్డిలు,పలువురు జర్నలిస్టులు

## పరిమాణాలు తప్పని సరిగా పాటించాలి



గుర్రంపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఏపిఓ ప్రవల్లిక

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 06,(ప్రభాతవార్త):** ఉపాధి హామీ నర్సరీలలో చేపట్టిన మట్టి ప్యాకెట్లు నింపె పనులలో ప్రభుత్వం చూయించిన పరిమాణాలు పాటించి మట్టి ప్యాకెట్లు నింపాలని జిల్లెడు చౌదరి గూడ ఏపిఓ ప్రవల్లిక అన్నారు. శుక్రవారం మండలంలోని ఇంద్రానగర్, గుర్రంపల్లి, వనంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న నర్సరీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణకు హారిత హారం కార్యక్రమంలో భాగంగ గ్రామాల్లో నర్సరీలు ఏర్పాటు చేసి మొక్కలు పెంచే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. మొక్కలు పెంచేందుకు ప్రస్తుతం అన్ని గ్రామాల్లో మట్టి ప్యాకెట్లు నింపె పనులు జరుగుతున్నట్లు ఆమె వివరించారు. ప్రభుత్వ నిబంధల ప్రకారం నల్లమట్టి, ఎరువు, ఎర్రమట్టి మిశ్రమం చేసి జల్లి పట్టిన తరువాత ప్యాకెట్లు నింపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంటు వినోద్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్లు సాయి, రాషోద్దిన్, తదితరులు ఉన్నారు.

## పేదలకు ఉచిత వైద్య సేవలందించాలి: సర్పంచ్ రాజు



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న సర్పంచ్ దేరంగుల రాజు

**యాచారం, జనవరి 06 ప్రభాతవార్త** గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పీపుల్స్ మల్టీస్పెషాలిటీ వసతులు కల్పించడం ఎంతో సంతోషకరమని నల్లవెల్లి సర్పంచ్ దేరంగుల రాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాల్ పట్టణంలో ఉన్న పీపుల్స్ ఆసుపత్రి నూతన సంవత్సర్ క్యాలెండర్‌ను సర్పంచ్ దేరంగుల రాజు ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజు మాట్లాడుతూ మూడు జిల్లాల కూడలి అయిన మాల్ కేంద్రంలో మల్టీ స్పెషాలిటీ ఏర్పాటు చేయడం నిరుపేదలు కూడా మెరుగైన ఆరోగ్యం కోసం వచ్చి చేరుతున్నారని, హాస్పిటల్ అందుబాటులో ఉండడం వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. అత్యవసర చికిత్సల కోసం హైద్రాబాద్ తదితర నగరాలకు వెళ్లకుండా సమీపంలో అందుబాటులో మెరుగైన వైద్య చికిత్సలు అందుతున్నాయన్నారు. యాజమాన్యం కూడా అందరిని దృష్టిలో పెట్టుకుని ఫీజు తీసుకోవాలని అందరికీ ఆమోదయోగ్యంగా నడుచుకోవాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వినయ్‌కుమార్, శిరమోని శేఖర్, గునగంటి రాజు, జంగయ్య, గణేష్ పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**యాచారం, జనవరి 06 ప్రభాతవార్త** మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు స్థానిక మండల పరిషత్ కార్యాలమంలో ఎంపిపి కొప్పు సుకన్య భాషా అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. శుక్రవారం ఆమె మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆమె కోరారు.

## మొక్కల పెంపకంలో నాణ్యత పెంచాలి: ఎంపీడీవో విజయలక్ష్మి



నర్సరీలో పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయలక్ష్మి

**యాచారం, జనవరి 06 ప్రభాతవార్త** గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలో మొక్కల పెంపకంలో నాణ్యతలను పాటించాలని ఎంపీడీవో విజయలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం మండల పరిధిలోని తక్కలపల్లి తండా గ్రామంలో ఆమె పర్యటించి వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. గ్రామపంచాయితీ కార్యాలయంలోని రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం పల్లె ప్రకృతి వనం, నర్సరీలను సందర్శించారు. వచ్చే వేసవి కాలం నాటికి కావాల్సిన మొక్కలను నాణ్యతతో పెంచాలని సూచించారు. గ్రామంలో పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.

## మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా మండలం నుండి ముగ్గురికి చోటు



మారె ్కట్ కమిటీ డైరెక్టర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి

**యాచారం, జనవరి 06 ప్రభాతవార్త** ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికి నాలుగు సంవత్సరాల తరువాత తెర పడింది. శుక్రవారం నూతనంగా ఎన్నికైన చైర్మన్, డైరెక్టర్‌లను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. నూతన మార్కెట్ కమిటీలో మండలం నుండి తక్కలపల్లి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు తలారి మల్లేష్, కేసిలి తండాకు చెందిన శంకర్‌నాయక్, మేడిపల్లి గ్రామానికి చెందిన యువ నాయకులు గాదాల గణేష్‌కు స్థానం కల్పించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే నాయకత్వంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అన్ని రంగాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం జరుగుతుందన్నారు.

## ఆలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ముప్పు శ్రీనివాస్ రెడ్డి

**నాగారం జనవరి6,ప్రభాతవార్త :** శ్రీభవాని రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు ప్రజలందరికి ఉండాలని నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.కీసరగుట్ట భవాని రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా తాటకం రమేష్ శర్మ ప్రమాణస్వీకారం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ శుభ సందర్భంగా ముప్పు శ్రీనివాస్ రెడ్డి ఆలయ చైర్మన్ రమేష్ శర్మను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# 970 యూనిట్లకు కమిటీ ఆమోదం

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
టిఎస్ ఐపాస్ (తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు ప్రాజెక్టుల మంజూరు ప్రక్రియ క్రింద దరఖాస్తు చేసుకున్న 1123 యూనిట్లకు స్క్రూటిని చేసి 970 యూనిట్లకు కమిటీ ఆమోదించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ తెలియజేశారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన ఛాంబర్‌లో జిల్లా ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లాలో పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించేందుకు దరఖాస్తూ చేసుకున్న వారిలో 03 ఎస్సీ,10 మంది ఎస్టీ లబ్ధిదారులకు వాహనాల కొనుగోలుపై 35శాతం సబ్సిడితో రూ.40 లక్షల 60వేల 549లు మంజూరు చేసినట్లు ఆయన తెలియజేశారు. ముగ్గురు ఎస్సీ లబ్ధిదారులకు రూ.8లక్షల 30వేల 652లు ఆమోదించగా,10మంది ఎస్టీ లబ్ధిదారులకు రూ.32లక్షల 29వేల 897లు సబ్సిడిని మొత్తం 13మందికి 40లక్షల 60వేల 549 రూపాయల సబ్సిడిని కమిటీ ఆమోదించినదని అన్నారు. మరో 95 దరఖాస్తులను వివిధ కారణాలవల్ల తిరస్కరించినట్లు ,మిగతా దరఖాస్తులు వివిధ దశలలో పరిశీలనలో ఉన్నాయన్నారు. ఈ యూనిట్ల ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని అదనపు కలెక్టర్ రాహుల్ శరనమ తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వినయ్ కుమార్,వెహికిల్ ఇన్స్పెక్టర్ జోసెఫ్,గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి,ఎస్సీ కార్పొరేషన్ ఇడి బాబు మోజెస్,ఎల్డి ఎం.రాంబాబు, భూగర్భ జలశాఖ అధికారి దీప రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా : ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి



పూడూరు మండల కేంద్రంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం తదితరులు

**పూడూరు, జనవరి 6, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండల విద్యా వనరుల కేంద్రంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం 2023 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎంపిపి పూడుగుర్తి మల్లేశంతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో పనిచేస్తున్న ప్రతి ఒక్క ఉపాధ్యాయునికి ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు. అదేవిధంగా మండలం పరిధిలోని మన్నెగూడకు చెందిన ఆదిల్ గ్రూపుకు చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మండలం పరిధిలోని మీర్జాపూర్ గ్రామంలో వెలసిన మైసమ్మ దేవాలయాన్ని దర్శించుకొని, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో జడ్పిటిసి మేఘమాలగుప్తా,పరిగి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ అజారుద్దీన్,మండల బిఆర్ఎస్ పార్టీ అద్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మండల రైతు సమన్వయ సమితీ అద్యక్షుడు రాజేందర్‌రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పి నర్సింహ్మారెడ్డి,పూడూరు ఉప సర్పంచ్ టి రాజేందర్,నాయకులు ఆదిల్,సాయిలు, హకీం,జాహెద్, అశోక్, అంజయ్య,పలువురు పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



చెక్కులు అందిస్తున్న తిరుపతిరెడ్డి.

**కొడంగల్,జనవరి6,ప్రభాతవార్త ః**
టీపీసీసీ అధ్యక్షులు,ఎంపి రేవంత్‌రెడ్డి సహకారంతో మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్‌పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి లబ్దిదారులకు అందించారు. మద్దూర్‌కు చెందిన కనకప్పకు 33వేలు,కోస్గి మండలం లోధిపూర్‌కు చెందిన గోవిందమ్మకు 10వేల 5వందలు,పోలేపల్లి గ్రామానికి చెందిన లక్ష్మప్పకు 22వేల 5వందలు,బొంరాస్‌పేట్ మండలం కొత్తూర్‌కు చెందిన భీమప్పకు 22వేల 5వందలు,చిల్‌మూల్‌మైలారంకు చెందిన నర్సిములుకు12వేలు,దౌల్తాబాద్ మండలం సూరాయిపల్లి గ్రామానికి చెందిన 27వేల రూపాయాలు అందించడం జరిగిందన్నారు. మొత్తం లక్ష 27వేల 5వందల రూపాయాలు అందించడం జరిగిందన్నారు.

# పిఆర్‌టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కార్యవర్గం.

**బొంరాస్‌పేట్,జనవరి6,ప్రభాతవార్త ః**
వికారాబాద్ జిల్లా ప్రధానకార్యదర్శి అమర్నథ్ అధ్వర్యంలో పిఆర్‌టీయూ దుద్యాల్ మండల నూతన కార్యవర్గంను శుక్రవారం నాడు ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జలేందర్‌రెడ్డి,ఉపాధ్యక్షులు శ్రీకాంత్,వెంకటయ్య, ప్రధానకార్యదర్శిగా మారాజ్,గౌరవ అధ్యక్షులు అనిల్ కుమార్,కార్యదర్శి వెంకటేష్,శ్రావణికుమారి,కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింద న్నారు. కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి,రిటైర్డ ఎంఈఓ వీరేందర్‌జీ, కొడంగల్ అధ్యక్షులు సులేమాన్,రాధాకృష్ణ,శ్రీహరిరెడ్డి,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బకాయిదారులు రుణ సమాధాన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**-ఎస్‌బిఐ మేనేజర్ లవకుమార్**

**బొంరాస్‌పేట్,జనవరి6,ప్రభాతవార్త ః**
ఎస్‌బిఐ బ్యాంకులో రుణాలు పొంది తిరిగి చెల్లించక మొండి బకాయిదారులుగా ఉన్న రైతులు రుణ సమాధాన్‌ని సద్వినియోగం చేసుకోవాలని బొంరాస్‌పేట్ ఎస్‌బిఐ మేనేజర్ లవకుమార్ అన్నారు. అయన మాట్లాడుతూ రుణ సమాధాన్ 2022-23లో భాగంగా రుణాలు పొంది మొండి బకాయిదారుల రైతు రుణాలపై 15 నుండి 70 శాతం వరకు బ్యాంకు రాయితీ అందిస్తుందని తెలిపారు. రైతులు తీసుకున్న రుణం అసలు,వడ్డీపై రాయితీ అందిస్తుందన్నారు. మండల మొత్తం 2వేల 500వందల మంది రైతులు మొండి బకాయిదారులు ఉన్నారన్నారు. ఈ ఆవకాశం మార్చి నెల వరకు అందుబాటులో ఉంటుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకు నుండి రుణాలు పొందిన రైతులు సకాలంలో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని వడ్డీ భారం తగ్గించుకోవాలని అయన తెలిపారు. రెన్యూవల్ కోసం రైతులు తమ పట్టాపాసు పుస్తకం,ఆధార్‌కార్డు,ఆర్ఓఆర్,బ్యాంకు పాసుపుస్తకం జిరాక్స్‌లను తీసుకువచ్చి ఎస్‌బిఐ బ్యాంకును సంప్రదించాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బిఐ ఫీల్డ్ అధికారి హరికిరణ్‌రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# కంటి వెలుగుపై సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి : అదనపు కలెక్టర్

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శరనమ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కంటి వెలుగు,స్వచ్ఛభారత్ అభియాన్ జాతీయ ఉపాధి హామి పథకం పనులు,గ్రామపంచాయతీలలో పన్నుల వసూలు తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల 18 నుండి నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంపై గ్రామాల్లో పెద్ద మొత్తంలో ప్రచారం చేయాలన్నారు. గ్రామాల్లో కంటి వెలుగు నిర్వహించే ప్రాంతాలను ముందుగానే గుర్తించాలని దీనికి సర్పంచ్‌లు,పంచాయతీ కార్యదర్శుల సహకారం తీసుకుని టెంట్లు ,ఫర్నిచర్ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేలా సమన్వయంతో పని చేయాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో ప్రజాప్రతినిధులు ,గ్రామ పెద్దలు స్వయం సహాయక సంఘాల మహిళల,యువజన సంఘాలు ఎన్నిసి సభ్యుల సహకారం తీసుకొని పని చేయాలని తెలిపారు. గ్రామ కూడళ్లలో ఫ్లెక్సీలను ఏర్పాటు చేసి ప్రసార మాద్యమాల ద్వాఅర పెద్ద మొత్తంలో ప్రచారాలు చేపట్టాలని ఆయన తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని అనుబంధ శాఖలు సమన్వయంతో పని చేసి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా కృషి చేయాలన్నారు. స్వచ్ఛభారత్ అభియాన్ కింద చేపడుతున్న టాయిటెట్ల నిర్మాణాల్లో ఒక గుంత బదులుగా రెండు గుంతలు ఏర్పాటు చేసుకునేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇంకుడు గుంతలు కూడా ప్రాధాన్యతను ఇచ్చి పనులు చేపట్టే విధంగా చూడాలని సూచించారు. సామూహిక మరుగుదొడ్ల నిర్మాణాలకు సంబంధించి అసంపూర్తిగా ఉన్న పనులను వేగవంతం చేసి వాడుకలోకి తీసుకురావాలని ఆయన తెలిపారు. మలవిసర్జన రహిత



గ్రామాలపై షార్ట్ ఫిలం ను రూపొందించడం జరిగిందని ఫిలింను ప్రదర్శించేందుకు గ్రామాలను గుర్తించి ప్రదర్శింపజేయాలని ఆయన తెలిపారు. 15వ. ఆర్థిక సంఘం కింద మంజూరు ఆయన నిధులను చెల్లించడం జరిగిందని ఆయన తెలిపారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న చెక్కులను క్లియర్ చేయడం జరిగిందని అన్నారు. ఇప్పటికే నిధులు మంజూరు అయ్యి ఉన్నాయని రెండు రోజుల్లో వాటిని కూడా చెల్లించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. గ్రామపంచాయతీలో ఇంటి పన్నుల వసూలులో అలసత్వం వహిస్తున్నారని జనవరి10 నాటికి పన్నుల విషయంలో పురోగతిలో ఉండాలని ఆయన సూచించారు. ఎంపిడివోలు సర్పంచ్‌లతో పన్నుల వసూళ్లకై ప్రేరేపించాలని తెలిపారు. సమావేశంలో డిఆర్‌డిఓ కృష్ణన్,జడ్పిసిఈఓ జానకి రెడ్డి,జిల్లా పంచాయతీ అధికారి తరుణ్ కుమార్,ఎంపిడివోలు,ఎంపివోలు,ఫీల్డ్ అసిస్టెంట్లు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

**- ఆపద సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలి**
**- తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్**



ఫొటోరైటప్: సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్.

**తాండూరు, జనవరి 6, ప్రభాతవార్త :**
విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ సూచించారు. శుక్రవారం తాండూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పోలీసు శాఖ, షీటీం, చైల్డ్‌లైన్ ఆద్వర్యంలో విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీజింగ్, డయల్ 100, రోడ్డు నిబంధనలు తదితర అంశాలపై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అథితిగా డిఎస్పీ శేఖర్‌గౌడ్ హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ.. సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాన్ని గౌరవించాలని, చట్టానికి లోబడి తమ కార్యకలాపాలు చేసుకోవాలని సూచించారు. నేటి సమాజంలో విద్యార్థులు అన్ని రకాల చట్టాలపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు, ఆపద సమయంలో అమ్మాయిలు చైల్డ్ లైన్ 1098, డయల్ 100 సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా మాయలో, స్మార్ట్ ఫోన్ మాయాజాలంలో పడి ఉన్నతమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. కళాశాలలకు ప్రతి రోజు వచ్చే అమ్మాయిలు అనుక్షణం అప్రమత్తంగా ఉంటూ.. అనవసరమైన విషయాలకి దూరంగా ఉండాలని తెలిపారు. పోలీసు వ్యవస్థలో మహిళలు, విద్యార్థినుల భద్రతకు ప్రత్యేకంగా షీటీం సేవలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. షీటీం సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ ఎస్ఐ వేణు గోపాల్‌గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ రాజమోహన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ఆఫీస్‌ల వద్ద అంగన్‌వాడీ టీచర్ల,వర్కర్ల ధర్నా

**దేశవ్యాప్త నిరసనలు..ధర్నాలు**
**సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన వైనం**
**కనీస వేతనాలు చెల్లించాలి..ప్రైవేటీకరణలు ఆపాలి**



.శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసిన సిఐటియు నాయకులు, అంగన్‌వాడి టీచర్ల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 6,ప్రభాతవార్త**
దేశవ్యాప్త నిరసనలు, ధర్నాలలో భాగంగ శామీర్‌పేట, మూడుచింతలపల్లి రెండు మండలాల వద్ద స్కీమ్స్ వర్కర్స్ (అంగన్‌వాడిటీచర్లు) ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు, ధర్నాలు నిర్వహించారు. శుక్రవారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద, అదే విధంగ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద స్కీమ్స్ వర్కర్స్ (అంగన్‌వాడి టీచర్లు) తమ డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాలను కోరుతూ నిరసనలు,ధర్నాలు చేశారు. సిఐటియు ఆల్ ఇండియా కమిటి పిలుపుతో సిఐటియు నాయకుల ఆధ్వర్యంలో నిరసనలు ధర్నాలు చేశారు. దేశవ్యాప్తంగ సిఐటియు నిరసనలు తెలుపటానికి పిలుపు నివ్వటంతో ధర్నాలు చేపట్టారు. ఈ సందర్భంగ మేడ్చల్ జిల్లా సిఐటియు జాయింట్ సెక్రటరీ వన్ని కృష్ణపిళ్లై, శామీర్‌పేట మండల సిఐటియు కార్యదర్శి ఎం.కిష్టప్పలు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8ఏళ్లు గడిచినా ఈ కాలంలో స్కీమ్స్ వర్కర్ల సమస్యలను పరిష్కరించటం లేదని కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగ పెరగటంతో చాలీచాలని వేతనాలతో ఆర్థికంగ ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన స్కీమ్స్‌లలో పనిచేస్తున్న వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడ




.మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసనలు,ధర్నా చేసిన అంగన్‌వాడి టీచర్లు,పాల్గొన్న జిల్లా సిఐటియు జాయింట్ సెక్రటరీ వన్ని కృష్ణపిళ్లై, తదితరులు

తమ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించటంలో నిర్లక్ష్యం చేస్తుందని వారు అన్నారు. స్కీమ్‌ల ప్రైవేటీకరణ, స్కీమ్స్ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని దేశవ్యాప్త నిరసనలు,ధర్నాలు చేయటం జరుగుతుందని అన్నారు. అంగన్‌వాడి టీచర్ల, ఆశావర్కర్ల, మధ్యాహ్నబోజనం వర్కర్ల, గ్రామీణ ఉపాధి హామీ పనుల నిర్వాహకుల, ఎన్‌హెచ్‌ఎంలో వివిధ స్కీమ్‌లు,ఐకెపి, విఓఏలు, సర్వశిక్షఅభియాన్ తదితర 72స్కీమ్స్ దేశ వ్యాప్తంగ పనిచేస్తున్నట్లు పేరొన్నారు. దేశంలో కోటి మంది వరకు, రాష్ట్రంలో మూడున్నర లక్షల మంది వివిధ స్కీమ్‌లలో పనిచేస్తున్నారని అన్నారు. సిఐటియు ఆధ్వర్యంలో పలు సార్లు సమస్యల పరిష్కారం కోసం పలు సార్లు పోరాటాలు నిర్వహించామన్నారు. ఈ పోరాటాల ఫలితంగ 2013 మే నెలలో 45ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ స్కీమ్ వర్కర్లను కార్మికులుగ గుర్తించాలని, కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని స్కీమ్‌ల ప్రైవేటీకరణ ఆపాలని తీర్మాణం చేసిందన్నారు. ఈ నిర్ణయం జరిగి ఎనిమిదేళ్లు దాటినా కేంద్రం అమలు చేయటం లేదన్నారు. దీని వల్ల స్కీమ్ వర్కర్లు నష్టపోతున్నారని సిఐటియు నాయకులు, అంగన్‌వాడి టీచర్లు పేర్కొన్నారు. మ్యానువల్ రిజిష్టర్స్ పనితో పాటు ఆన్‌లైన్ పనిని కూడ ప్రభుత్వం చేయిస్తుందని పెరిగిన పనికి అదనపు వేతనం కూడ చెల్లించటం లేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్‌ల ప్రైవేటీకరణను ఆపాలని, కార్మికులుగా గుర్తించాలని, స్కీమ్‌లకు బడ్జెట్ పెంచి బలోపేతం చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలు చెల్లించాలని సిఐటియు నాయకులు, స్కీమ్ వర్కర్లు డిమాండ్ చేశారు. ఆ తరువాత ఆయా మండలాల్లో తహసీల్దార్, సంబంధిత అధికారులకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులతో పాటు స్కీమ్‌ల వర్కర్లు బి.భాగ్యలక్ష్మి, యు.శకుంతల, ఎన్.పుష్ప, వి.అరుణ, టి.లక్ష్మి, డి.లావణ్య, ఎం.జయప్రభ, సునిత పలువురు ఆయా మండలాల అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగాల ఎంపికలో గందరగోళం .!

**- బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు అన్యాయం**
**- పాత పద్ధతిలోనే నియామకాలు కొనసాగించాలి**
**- జాతీయ బీసీ సంఘం సభ్యులు రాజ్‌కుమార్**

**తాండూరు, జనవరి 6, ప్రభాతవార్త :**
పోలీసు ఉద్యోగాల ఎంపికలో ఆశాఖ అధికారులు గందరగోళం సృష్టిస్తున్నారని బీసీ సంఘం జాతీయ కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్ ఆరోపించారు. శుక్రవారం ఓ ప్రకటనలో రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. పోలీసు నియామకాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థు లు ఉద్యోగాలకు ఎంపిక కాకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో మాదిరిగానే లాంగ్‌జంప్, రన్నింగ్ తదితర ఈవెంట్స్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా లాంగ్ జంప్ 3.9 మీటర్ల నుండి 4మీట ర్లకు పెచారని, దాంతో 50శాతం మంది అభ్యర్థులు క్వాలిఫై కాలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత నోటిఫికేషన్‌లో 5రకాల ఈవెంట్స్ నిర్వహించే వారని, అందులో ఏవైనా మూడు ఈవెంట్స్‌లో క్వాలిఫై ఆయిన వారికి వివిధ రకాల పోస్టులలో మెయిన్స్ రాయడానికి కల్పించేవారని గుర్తు చేశారు. పోలీసు ఉద్యోగం కోసం ఎంతో మంది అభ్యర్థులు సొంత ఊరుని వదిలి రాత్రి పగలు కష్టపడి కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకున్నారని అన్నారు. 800/1600 మీటర్ల రన్నింగ్ క్వాలిఫై అయిన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష రాసేందకు అవకాశం కల్పించాలని తెలంగాణ పోలీసు సెలక్షన్ బోర్డ్‌తో పాటు ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకా కుండా ఇటీవల హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు ఏడు ప్రశ్నలకు ఏడు మార్కుఌ కలపాలని డిమాండ్ చేశారు. లేదంటే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆద్వక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య నేతృత్వంలో పోలీసు అభ్యర్థులకు న్యాయం జరిగే వరకు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట



కీసరలో బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి మల్లారెడ్డి,సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్

**కీసర,జనవరి6,ప్రభాతవార్తః**
మండలంలోని వివిద గ్రామలలోని కాలనీలలో మౌళిక వసతులు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. శుక్రవారం కీసర గ్రామ పంచాయతీ పరిధిలోని బోగారం ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి శ్రీ వారి పాదాల రోడ్డు వరకు బిటి రోడ్డు వేయడానికి ఎంఎంఆర్ నిధులు 30 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మండలంలోని వివిద గ్రామాలను అభివృద్ధి చేయడానికి కోట్ల నిధులను మంజూరు చేయడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మండలాన్ని అన్ని విదాల అభివృద్ధిలోకి తీసుకువచ్చి ఆదర్శంగా నిలుపుతామన్నారు. సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్మన్ మలిపెద్ది శరద్‌చంద్రారెడ్డి,వైస్ చైర్మన్ బెస్త వెంకటేష్,ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ నాయకపు మాధురి,వైస్ ఎంపిపి సత్తిరెడ్డి,ఎంపిడిఓ రమాదేవి,ఎంపిఓ మంగతాయారు,ఎంపిటిసి తటాకం నారాయణశర్మ,ఉపసర్పంచ్ తటాకం లక్ష్మణ్‌శర్మ, మండల పార్టీ అధ్యక్షులు జలాల్‌పురం సుధాకర్‌రెడ్డి,వార్డు సభ్యులు రామారం ప్రదీప్‌కుమార్,ముద్దం వెంకటేష్,చిలుక ప్రవీణ్,కో ఆప్షన్ సభ్యులు చిత్తార్ల రమేష్‌గౌడ్,నాయకులు తటాకం భానుశర్మ,తుడుం శ్రీనివాస్, కన్నబోయిన రమేష్,శీలం మల్లేష్,సింగారం నారాయణ,గుర్రం లక్ష్మారెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ దేవాలయానికి స్థలం కేటాయించండి

**-కలెక్టర్‌ను కోరిన జడ్పిటిసి అనురాధపత్యనాయక్**



కలెక్టర్ అమోయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జడ్పిటిసి అనురాధపత్యనాయక్

**ఆమనగల్లు, జనవరి06, ప్రభాతవార్త:**
గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీసంత్ సేవాలాల్ మహరాజ్ గుడి నిర్మాణం కొరకు ఆమనగల్లు పట్టణ సమీపంలో ఉన్న సర్వేనెంబర్ 730, 732 నెంబర్ గల స్థలాన్ని కేటాయించాలని జడ్పిటిసి అనురాధపత్యనాయక్ శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కోరుతూ వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అమోయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకుని స్థల కేటాయింపు వినతిపత్రం అందజేశారు. గతంలో కూడ కల్వకుర్తి ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ద్వారా స్థల కేటాయింపు కోసం మిమ్మల్ని కోరడం జరిగిందని గుర్తు చేశారు. గిరిజన జనాభా అధికం ఉన్న ప్రాంతంలో తమ ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ గుడి ఆవశ్యకత ఎంతైన ఉందని ఆమె తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**చౌడాపూర్ జనవరి6,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామం పేద కుటుంబానికి చెందిన యాదమ్మ మృతి చెందాడంతో అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఐదువేల రూపాయలు మరియు డిసిసిబి చైర్మన్ మనోహర్ రెడ్డి ఐదువేల రూపాయలను,బిఎంఆర్ ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి,ఆంజనేయులు,బిఎంఆర్ యూత్ ప్రెసిడెంట్ రఘు,నరసింహులుగౌడ్,హనుమంతు,అంజయ్య,శీను,పాల్గొన్నారు.

# మున్సిపాల్టి ఓడీఎఫ్ సాధించినందుకు కమిషనర్‌కు సన్మానం



పోచారం మున్సిపాల్టి ఓడీఎఫ్ అవార్డు లభించినందుకు కమిషనర్ సురేశ్‌కు శాలువా కప్పి సత్కరించిన చైర్మన్ బి. కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 6, ప్రభాతవార్త:**
బహిరంగ మల విసర్జన లేని మున్సిపాల్టిగా పోచారం మున్సిపల్ ఉత్తమ అవార్డు సాధించినందుకు కమిషనర్ ఎ. సురేశ్‌ను చైర్మన్ బి. కొండల్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం రోజున కార్యక్రమంలో చైర్మన్ బి. కొండల్ రెడ్డి కమిషనర్ ఎ. సురేశ్‌తో పాటు ఏఈ. నరేశ్‌ను శాలువాకప్పి సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మున్సిపల్‌కు ఓడీఎఫ్ అవార్డు రావడానికి కృషి చేసిన మున్సిపల్ సిబ్బందికి, అధికారులకు, పారిశుద్ధ్య కార్మికులకు, మున్సిపల్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ రెడ్యానాయక్, మేనేజర్ నర్సింహులు, నాయకులు బద్దం జగన్‌మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కలాల్‌వాడిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

**కొడంగల్,జనవరి6,ప్రభాతవార్త ః**
కొడంగల్ మున్సిపల్ పరిధిలోని కలాల్‌వాడి కాలనీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మధుసుధన్‌యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒక్కో రోజు ఒక్కో కాలనీలో ముందుండి పనులు నిర్వహించడం జరుగుతుందని అయన అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇళ్లముందు సీసీ రోడ్డు వేస్తున్నట్లు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు శ్రీనివాస్ గౌడ్,ఆనందమ్మ,వెంకటయ్య,తదితరులు పాల్గోన్నారు.

# సీఐ అశోక్‌రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ నేతలు



ఘట్‌కేసర్ సీఐ అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న యూత్ కాంగ్రెస్ నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:**
యువజన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ వి.అశోక్‌రెడ్డిని కలిశారు. పోలీస్‌స్టేషన్‌లో సీఐని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. కళాశాలల పరిసరాలు, బస్టాండ్లల్లో ర్యాంగింగ్, డ్రగ్స్‌విక్రయాలు, విద్యార్థినులపై లైంగిక వేధింపులు, ఈవ్‌టీచింగ్‌కు పాల్పడే అకతాయిలపై నిఘా అరికట్టాలని వారు కోరారు. అవుషాపూర్ విబిఐటి విద్యార్థినుల పోటోల మార్ఫింగ్‌కు పాల్పడిన అగంతుకులను పట్టుకొని శిక్షించాలని పేర్కొన్నారు. మేడ్చల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొత సుశాంత్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సాయికిరణ్‌రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బీరప్ప, గణేశ్‌నాయక్, మల్లికార్జున్‌రెడ్డి, సాయి,అనిల్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# విద్యార్థినుల ఫొటోల మార్ఫింగ్‌పై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్, జనవరి 6, ప్రభాతవార్త:**
కళాశాల యాజమాన్యం నిర్లక్ష్యంతోనే విద్యార్థినుల పోటోలు మార్ఫింగ్‌కు గురయ్యాయని ఎస్‌ఎఫ్‌ఐ మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బ్యాగరి వెంకటేశ్, రాథోడ్ సంతోష్‌లు విమర్శించారు. ఘట్‌కేసర్ మండలం అవుషాపూర్‌లోని విజ్ఞాన భారతి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కళాశాలకు సంక్రాంతి సెలవులు ఇవ్వడంతో విద్యార్థులు అందరూ హస్టల్ ఖాళీ చేసి సొంత ప్రాంతాలకు వెళ్లపోగా అధికారులు, సిబ్బంది ఉండటంతో లోపల ప్రవేశ ద్వారం వద్ద ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పోటోల మార్ఫింగ్‌కు పాల్పడి నూడ్ అసభ్యకరమైన పోటోలు వాట్సప్ గ్రూపులో షేర్ చేసిన అగంతకున్ని పట్టుకొని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కళాశాల యాజమాన్యానికి విషయం తెలిసినా బయటకు పొక్కకుండా అలసత్వం ప్రదర్శించి విద్యార్థినుల జీవితాలతో ఆటలాడుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈధర్నాలో అరుణ్, శివ, రాజు, కిరణ్‌కుమార్, శ్రీనివాస్, గిరి, సంపత్, శ్రావణ్, అవినాష్, వంశీ, సాయికిరణ్, సాయిచందర్ తదితరులు పాల్గొన్నారు.




విబిఐటి కళాశాలలో బైఠాయించిన ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు